18 సూర్య

www.suryaa.com

వ వసంతంలోకి ...

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

సోమవారం 11 నవంబర్ 2024 | పేజీలు : 9


# ప్రజలకు సత్వర న్యాయం, సమాన న్యాయం

## అందించడానికి న్యాయవాదులు ముందుండాలి

- కేసులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కారం ఉండాలి
- రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి నగేష్ భీమా పాక



తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 10)ః ప్రజల నుండి వచ్చే కేసులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వ రమే పరిష్కారించే విదంగా చర్యలు తీసుకోవాలి అని తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి నగేష్ భీమా పాక పేర్కొన్నారు ప్రజలకు సత్వర న్యాయం, సమన్యాయం అందించాలి అని, న్యాయ వాదులు ఓపిక సహనంతో ఉండి వృత్తికి గౌరవం తేవాలి అని ఆయన అన్నారు. తాండూరు పట్టణంలోని కోర్టులోనే కొత్తగా ఆడిషనల్ కోర్టు భవనం మరియు బార్ అసోసియేషన్ రూమ్‌ను ఆయన ఆదివారం నాడు ప్రారంభించారు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక కన్వీన్షన్ పంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంకు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేసుల్లో ఉన్నవారు న్యాయం కోసం ఎదురు చూస్తుంటారు అని వారికి న్యాయం జరిగే విదంగా ముందుకు సాగాలి అని అన్నారు. తన అనుభవంలో జరిగిన ఒక సంఘటనను గుర్తు చేస్తూ ఒక కేసు పరిష్కారంలో చాలా సార్లు వహీదాలు వేయడం వలన వారు వృద్యాప్యంలో వచ్చారు అని, అలా కాకుండా వచ్చినటువంటి కేసులను వాయిదాలు వేయకుండా సత్వరమే పరిస్కారం చేసే విదంగా చర్యలు తీసుకోవాలి అని న్యాయమూర్తి నగేష్ భీమా పక అన్నారు. ఈ సమావేశంలో వికారాబాద్ జిల్లా కోర్టు జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ జిల్లా సేషన్స్ జడ్జి చంద్ర కిషోర్, సెక్రటరీ లీగల్ సర్వీస్ అతరిటి సీతల్, తాండూరు కోర్టు న్యాయమూర్తిని శ్రీమతి శివలిలతో పాటు న్యాయవాదులు అగ్గనూరు శ్రీనివాస్, పాశం రవి, రాంరెడ్డి, నర్సింగ్ రావు, శ్రీనివాస్ రెడ్డి, శివకుమార్, తదితరులు ఉన్నారు.

# రూ.200 కోట్ల కమ్మ భవన్ ఏర్పాటు

## పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 10): కమ్మ సామాజిక వర్గం అభివృద్ధి కోసం హైదరాబాద్‌లో రూ.200 కోట్లతో కమ్మ భవన్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలంగాణ పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. ఆది వారం కమ్మసేవా సమితి ఆధ్వర్యంలో ఫరూఖ్‌నగర్ మండ లంలోని బీవీరావు నగర్‌లో నిర్వహించిన కార్తీకమాస వనభోజన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం వేదు కల్లో పాలు పంచుకున్నారు. కార్తీకమాస వనభోజన కార్య క్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఆటల పోటీలు, కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మిగతా 2లో



# సర్వేను పరిశీలించిన కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్,మేజర్‌న్యూస్(నవంబర్ 10)ఃవికారాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించారు.ఈ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎన్యూమరేటర్లను ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్,మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన కీసరగుట్ట

- భక్తుల రద్దీతో ట్రాఫిక్ జామ్ - జాడ లేని ట్రాఫిక్ పోలీసులు





**కీసర,మేజర్ న్యూస్ (నవంబర్, 10):** కార్తీక మాసంలో ఆదివారం నాడు కీసరగుట్ట శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకి టలాడింది. నగర నలుమూలల నుండి పెద్ద ఎత్తున వచ్చిన భక్తులు శ్రీ రామలింగేశ్వర స్వా మిని దర్శించుకుని, పంచా మృ తాలతో అభిషేకాలు నిర్వ హించారు. మిగతా 3లో

# కలకొండ, బ్రాహ్మణపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్లు

# అంతే సంగతులా..!

- సబ్‌స్టేషన్లు మంజూరై పదేండ్లు కావస్తున్నా నేటికి ప్రారంభం కాని నిర్మాణ పనులు
- ఫీడర్ లెంత్ సమస్యలతో తరుచూ ఇబ్బందుల్లో విద్యుత్ వినియోగదారులు,విద్యుత్‌శాఖ ఉద్యోగులు
- వెంటనే సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు ప్రారంభించి ఇబ్బందులు తీర్చాలంటున్న రైతులు, గ్రామస్థులు



కలకొండలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి అధికారులు కేటాయించిన స్థలం

మాడ్గుల, మేజర్‌న్యూస్(నవంబర్ 10): తెలం గాణ ప్రత్యేక రాష్ట్ర ఆవీర్భావ అనం తరం అప్పటి కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్‌రెడ్డి హాయంలో మాడ్గుల మండలం కలకొండ, బ్రాహ్మణపల్లి, అందుగుల గ్రామాలకు నూతనంగా విద్యుత్ ఉపకేం ద్రాలు మంజూ రయ్యాయి. కాగా పదేండ్లు పూర్త వుతున్నా నేటికి అందుగులలో మిన హా బ్రాహ్మణపల్లి, కలకొండ గ్రామాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణాలు ప్రారంభానికి నోచు కోవడం లేదు.

కాగా ఈ రెండు సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులకు మోక్షం లేక యేండ్ల కాలంగా స్థల పరిశీల నలతోనే సరి పెట్టగా గత యేడాదిన్నర క్రిందట మిగతా 2లో



కలకొండలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి అధికారులు కేటాయించిన స్థలం

## కలకొండ, బ్రాహ్మణపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్లు

# అంతే సంగతులా..!

**మొదటిపేజీ తరువాయి...** అప్పటి కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, అప్పటి మంత్రి సబితాఇంద్రారెడ్డిలచే కలకొండ - గోప్యతాండ రహదారి పక్కన సర్వే నెంబర్ 230లోని ఒక ఎకరా స్థలంలో విద్యుత్ ఉపకేంద్ర నిర్మా ణానికి సంబంధితశాఖల అధి కారులు, అప్పటి ప్రజా ప్రతి నిధులతో కలిసి శంఖుస్థాపన చేశారు. అదేవిధంగా బ్రాహ్మణపల్లి రైతువేదిక ప్రక్కన విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేశారు. దీంతో రెండు సబ్‌స్టేషన్ల నిర్మాణాలు పూర్తయి తమ ఇబ్బందులు తొలగిపోతాయని ఆనందపడ్డ ఈ ప్రాంత రైతులు, విద్యుత్ వినియోగదారులకు దాదాపు రెండేళ్ళు కావస్తున్నా నేటికి విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణ ఊసే లేక తీవ్ర నిరాశకు గురవుతున్నారు. కలకొండ, చంద్రాయన్‌పల్లితో పాటు సమీప గ్రామాలు, తాండాల రైతులు, విద్యుత్ వినియో గదారులకు సమీప ఆమనగల్లు మం డలం పోలెపల్లి ఫీడర్ నుండి విద్యుత్ సరఫరా అవుతుండడంతో ఫీడర్ లెంత్ పెరిగి ప్రధానంగా వర్షాకాలంలో ఈదురుగాలులు, భారీ వర్షాలకు వైర్లు తెగిపడి గంటల తరబడి అంధకారంలో మగ్గాల్సిన పరిస్థితి దాపురిస్తున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవచూపి దశాబ్ధ కాలం కిందట మంజూరై నిర్మాణ పనులకు నోచుకోక మరుగునపడిపోతున్న కలకొండ, బ్రాహ్మణపల్లి గ్రామాల 33/11కెవి విద్యుత్ ఉపకేంద్రాలను వెంటనే ప్రారంభించేలా చూడాలని ఆయా గ్రామాలు, తాండాల ప్రజలు కోరుతున్నారు.

### విద్యుత్ ఉపకేంద్రాన్ని నిర్మించి ఇబ్బందులు తీర్చాలి

గొర్రె రవీందర్‌రెడ్డి- మాజీ సర్పంచ్, కలకొండ



కలకొండ గ్రామ సమీపంలోని 230 సర్వే నెంబర్‌లోవిద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఒక ఎకరా స్థలాన్ని అధికారులు కేటాయించగా గత యేడాదిన్నర కిందట అప్పటి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ప్రస్తుతం తలకొండతో పాటు సమీప గ్రామాలు, తాండాలకు పోలెపల్లి ఫీడర్ నుండి విద్యుత్ సరఫరా జరుగుతున్నది. దీంతో ఫీడర్ లెంత్ పెరిగి వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కలకొండలో మంజూరైన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించేలా ఈ ప్రాంత రైతులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి విన్నపిస్తాం

### బ్రాహ్మణపల్లి సబ్‌స్టేషన్‌ను శంఖుస్థాపనతోనే వదిలేశారు

పులికంటి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్- బ్రాహ్మణపల్లి



బ్రాహ్మణపల్లి గ్రామ శివారు సర్వే నెంబర్ 8లో విద్యుత్ ఉపకేంద్రాన్ని నిర్మించేందుకు గత యేడాదిన్నర కిందట అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డి, అప్పటి కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ హంగు ఆర్భాటాలతో శంఖుస్థాపన చేశారు. యేండ్లు గడుస్తున్నా నేటికి ఎలాంటి నిర్మాణ పనులు ప్రారంభించలేదు. శంఖుస్థాపనతోనే వదిలేసిన బ్రాహ్మణపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించేలా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చర్యలు చేపట్టి ఈ ప్రాంత రైతాంగాన్ని, విద్యుత్ వినియోగదారులను ఆదుకోవాలి.

## రూ.200 కోట్ల కమ్మ భవన్ ఏర్పాటు

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా కమ్మ సామాజిక వర్గాన్ని ఉద్దేశించి పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ మాట్లాడుతూ కమ్మ కులస్థుల సంక్షేమం కోసం నిరంతరంగా కృషి చేస్తున్న షాద్‌నగర్ సంఘాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కమ్మ సామాజిక వర్గంపై కావాలనే కొందరు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఐకమత్యంతో వారిని ధీటుగా ఎదుర్కోవాలన్నారు. అనంతరం కమ్మ సేవాసమితి మహిళా సభ్యులు తాము సేవా కార్యక్రమాల కోసం పోగు చేసుకున్న రూ.25 వేలను అరికెపూడి గాంధీ చేతుల మీదుగా ఎంబీబీఎస్ చదువుల కోసం గిరిజన విద్యార్థి అయిన బాలానగర్ గ్రామానికి చెందిన పాత్లావత్ రఘుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమ్మసేవా సమితి నాయకులు తాళ్లూరి జీవన్, అడుసుమల్లి వెంకటేశ్వర్ రావు, శాంతినగర్ పూర్ణచందర్ రావు, ప్రాస మణి, పాతూరి వెంకట్‌రావు, పినపాక ప్రభాకర్ రావు, గూదె వసంత రావు, బండారుపల్లి నాగేశ్వర్ రావు, జొన్నలగడ్డ శ్రీను, ఎర్రయ్య, రామ సుబ్బారావు, హరికృష్ణ, శ్రీను, నాగేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల అభ్యున్నతికి లక్ష్మినారాయణ సేవలు అభినంధణీయం

### - డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 10): తెలుగు రాష్ట్రాల ఆర్యవైశ్యుల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ అమరావతి లక్ష్మీనారాయణ చేసిన సేవలు అభినందనీయమని ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్, ఉమ్మడి మహబూబ్‌నగర్ డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు గవర్నర్ దివంగత కోణిజేటి రోశయ్య హాయంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా, నేడు రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్‌గా అమరావతి లక్ష్మి నారాయణ కృషి మరువలేనిదన్నారు. ఈ మేరకు అమరావతి లక్ష్మినారాయణ 62వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం హైద్రాబాద్ కర్మాన్‌ఘాట్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు గంప వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా గంప వెంకటేష్ గుప్తా మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో లక్ష్మీనారాయణ చేసిన పోరాటం మరువలేనిదన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతూ సంఘం అభివృద్ధికి, ఆర్యవైశ్యుల హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి లక్ష్మినారాయణ అనేక పోరాటాలు చేశారని గంప వెంకటేష్ గుర్తు చేశారు. రాబోవు రోజుల్లో లక్ష్మినారాయణ మరిన్ని ఉన్నత పధవులు అధిరోహించి ఆర్యవైశ్యుల అభ్యున్నతికి పాటుపడాలని గంప వెంకటేష్ గుప్త ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు గణేష్ గుప్తా, అర్థం లక్ష్మయ్య గుప్తా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరె లక్ష్మణ్ గుప్తా, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గందె సురేష్ గుప్తా, ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్ గుప్తా, పద్మ నారాయణ గుప్తా, తలకొండపల్లి ఆర్యవైశ్య సంఘం నాయకులు ఉన్నట్లు గంప వెంకటేష్ గుప్త వివరించారు.

## ఫామ్ హౌజ్‌కే పరిమితమై పగటి కలలుకంటున్న కేసీఆర్

### - డిసిసి అధికారప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్



కడ్తాల్, మేజర్‌న్యూస్(నవంబర్ 10): అవినీతి, కుంభకోణాలతో ప్రజావిశ్వాసం కోల్పోయి గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలచే తిరస్కరణకు గురై అధికారం కోల్పోయిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌజ్‌కే పరిమితమై అధికారం వస్తుందన్న భ్రమతో పగటి కలలు కంటున్నారని డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్‌లు అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న ప్రజాపాలనతో తెలంగాణలో బీఆర్ఎస్‌కు మళ్ళీ అధికారం కల్ల అని వారు పేర్కొన్నారు. కడ్తాల్ మండలం మక్త మాదారం గ్రామంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్‌రెడ్డి, యాట నర్సింహ్మముదిరాజ్‌లు మాట్లాడుతూ నాలుగు నెలలుగా ఫామ్ హౌజ్‌లో ఉంటున్న కేసీఅర్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తీసుకుంటున్న సాహసోపేత నిర్ణయాలు ఎలా కనబడతాయని విమర్శించారు. రాష్ట్రంలో మళ్ళీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కేసీఆర్ పేర్కొనడం హాస్యాస్పదమన్నారు. రాష్ట్రంలో మరో 10 ఏళ్లకాలం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కొనసాగుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ పాలనావ్యవస్థ గాడితప్పి ప్రభుత్వరంగసంస్థలన్ని నిర్వీర్యం అయ్యాయని, వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం పునరుద్ధరిస్తున్నదని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో దారి తప్పిన ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వం గాడిలో పెడు తుంది అన్నారు. రాష్ట్రంలో ప్రజారంజాక పాలన చూసి జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నాయకులు ప్రతిదీ రాజకీయం చేస్తూ ప్రగతి నిరోధకంగా మారుతున్నారని శ్రీనివాస్‌రెడ్డి, యాట నర్సింహ్మముదిరాజ్‌లు మండిపడ్డారు. ప్రజలు తిరస్కరించిన బీఆర్ఎస్ నేతల్లో ఇంకా మార్పు రాలేదని, ప్రజాసంక్షేమంపై బిఆర్ఎస్‌కు చిత్తశుద్ధి వుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించాలని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కోఆప్షన్ సభ్యులు ఎం.డి జహంగీర్ బాబా, కాంగ్రెస్ నాయకులు బీచ్యనాయక్, కృష్ణ, వెంకన్న, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు




ఆమనగల్లు, మేజర్ న్యూస్(నవంబర్ 10): లండన్ పర్యటన ముగించుకొని ఆదివారం మధ్యాహ్నం స్వదేశాగమనం చేసిన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికినట్లు కెఎన్ఆర్ సేవాదళం అధ్యక్షులు మెకానిక్ బాబా తెలిపారు. ఈ సందర్భంగా విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన ఎమ్మెల్యేకు శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో వారు శాలువాలతో సత్కరించి పూలమొక్కలు ఇచ్చి స్వాగతం పలికినట్లు బాబా తెలిపారు.

## హిందూ ఆధ్యాత్మిక సంస్కృతిక సంబరాలలో లార్డ్స్ విద్యార్థులు



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 10):నగరంలోని నాంపల్లి లో వనిత మహా విద్యాలయం ఆవరణలో జరిగిన హిందూ ఆధ్యాత్మిక సనాతన సాంస్కృతిక సాంప్రదాయం విలువలు పై జరిగిన కార్యక్రమంలో లార్డ్స్ విద్యార్థులు కోలాహలం చేశారు. రంగారెడ్డి జిల్లా తస్మా అధ్యక్షులు లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్ధాల బీరప్ప ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో లార్డ్స్ విద్యార్థుల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది అన్నారు. ఈ సందర్భంగా పరమవీర వందనంలో లార్డ్స్ విద్యార్థులు ప్రదర్శన దేశభక్తిని ప్రేరేపించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచినరాని తెలిపారు. లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్ధాల బీరప్ప వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... భారతీయ ఆధ్యాత్మిక సనాతన ధర్మాలతో పాటు దేశభక్తి విలువలను నేటి విద్యార్థులకు తెలియజేసి వారికి భారతీయ దేశభక్తి దాని విలువలను నేర్పడం తమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. లార్డ్స్ డైరెక్టర్ సిద్ధాల శ్రీలత డీన్ సతీష్ లార్డ్స్ ప్రిన్సిపల్ రామిడి సంతోష్ భానూరు శ్రీనివాసరెడ్డి పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు.

# భక్తులతో కిటకిటలాడిన కీసరగుట్ట

- భక్తుల రద్దీతో ట్రాఫిక్ జామ్
- జాడలేని ట్రాఫిక్ పోలీసులు

మొదటిపేజీ తరువాయి...

ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తాటకం నాగలింగం శర్మ, కార్యనిర్వాహక అధికారి కట్టా సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా భక్తులు ఆలయ పరిసర ప్రాంతాల్లో కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

ఆలయ ప్రాంగణంలో ఉన్న శివలింగాలకు అభిషేకాలు నిర్వహించి, అనంతరం గుట్ట దిగువన ఉన్న పార్కులో కార్తీక వనభోజనాలు చేసి కుటుంబ సభ్యులతో ఆటపాటలతో సరదాగా గడిపారు.

**ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక కార్యక్రమాలు:**

సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ప్రముఖ తబలా వాయిద్య కళాకారుడు శ్రీ రాఘవేంద్ర తబలా వాయిద్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు, సందర్శకులు ఈ సంగీత కార్యక్రమాన్ని ఆస్వాదించారు.

**ట్రాఫిక్ జామ్ ...**

**- పత్తా లేని ట్రాఫిక్ పోలీసులు..:**

వాహనాల భారీ రద్దీ కారణంగా కీసర ప్రధాన చౌరస్తాలో ఉదయం 11 గంటల నుంచే ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఐదు నుంచి ఆరు గంటల పాటు ట్రాఫిక్ అంతరాయం కలగడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ట్రాఫిక్ పోలీసులు అందుబాటులో లేకపోవడంతో వాహనదారులకు మరింత అసౌకర్యం కలిగింది.



# కార్తీక మాసం ఉత్సవాలు

## శ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో సత్యనారాయణ వ్రతాలు



కీసర,మేజర్ న్యూస్): కార్తీక మాసం సందర్భంగా శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. భక్తులు పెద్ద ఎత్తున ఈ వ్రతంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయం బయట సప్తవృక్షాలు, నాగదేవత వద్ద కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ & చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరి పాల్గొన్నారు.

# వీధి లైట్లు వేయరా..?

## కీసర మండల ప్రధాన కార్యాలయాల ముందే చీకట్లో మహిళల భద్రతకు భయం

- వీధి లైట్ల విషయంలో మున్సిపల్ కమిషనర్ ఎందుకు మౌనం వహిస్తున్నారో...!
- జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని ప్రజల విజ్ఞప్తి

కీసర,మేజర్ న్యూస్(10):కీసర మండల కేంద్రంలో ప్రధాన ప్రభుత్వ కార్యాలయాల సాక్షిగా పోలీసు స్టేషన్ ముందు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల అభివృద్ధి కార్యాలయం, మండల విద్యా శాఖ కార్యాలయం, మండల తహసీల్దార్ కార్యాలయం, రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, మరియు మండల వ్యవసాయ సహకార సంఘం ముందుగుండా వెళ్లే రహదారి లో రాత్రి వేళల్లో చిమ్మచీకటి ఏర్పడింది. వీధి లైట్లు లేకపోవడం వల్ల రాత్రి సమయంలో ఆ దారిగుండా వెళ్లే స్నేహ కాలనీ మహిళలు భయంతో ఉక్కిరిబిక్కిరిగా ప్రయాణం చేస్తున్నారు. ఆ దారిలోనే ప్రభుత్వ మండల ప్రధాన కార్యాలయాలు ఉన్నాయి, వాటి భద్రత కూడా భంగం వాటిల్లే ప్రమాదం లేక పోలేదు,అక్కడే ప్రతి రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వివిధ కారణాలతో మహిళలు వైద్యం కొరకు ఆసుపత్రిలో రాత్రి పూట ఉంటారు,వారి పర్యవేక్షణకు వచ్చే పోయే వారు ఆ చీకట్లో వెళ్లాలంటే జంకు తున్నారు. భద్రతపరమైన సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల మండలం కేంద్రం కీసర, దమ్మాయి గూడ మున్సిపల్ లో విలీనమైన సంగతి విదితమే.. దమ్మాయి మున్సిపల్ కమిషనర్ ఈ భద్రత అంశం పై వీధి లైట్లు వేయకుండా ఎందుకు నిర్లక్ష్యం వహుస్తున్నారో వారికే తెలియాలి..!పిర్యాదు చేస్తే కానీ పర్య వేక్షణ చేయరా అని సాధారణ మహిళలతో సహా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, జిల్లా కలెక్టర్ చొరవ చూపి, ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని, చీకట్లో వారి భద్రత కోసం వీధి లైట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.




దమ్మాయి గూడ మున్సిపల్ కార్యాలయం ఫైల్ ఫోటో..



కీసర పోలీసు స్టేషన్ ముందు.. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వద్ద చిమ్మ చీకటిగా దృశ్యం

# ముగిసిన ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియ



అంగడిరైచూర్ పోలింగ్ కేంద్రంలో ఓటరు నమోదును పరిశీలిస్తున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 10): ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా నూతన ఓటరు నమోదు, తొలగింపు, సవరణలకు కొడంగల్ నియోజకవర్గంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ముగిసింది. అర్హులైన యువతీ, యువకులు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా ఆదివారం కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ పోలింగ్ బూత్‌లలో ఓటరు నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 275 పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 9, 10వ తేదిల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఫారం-6 ద్వారా 226, ఫారం-7 ద్వారా 61, ఫారం-8 ద్వారా 53 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రానికి ఒకరు చొప్పున బీఎల్‌వోలు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఈ నెల 28 వరకు గడువు ఉందని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరూ ఆన్‌లైన్‌లో ఓటరుగా నమోదు చేసుకోవచ్చు అన్నారు.

# శబరిమలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి




ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 10):దేశాన్ని ధర్మాన్ని రక్షించే మహాయ గ్నంలో భాగమే అయ్యప్ప దీక్షాధారణ అని విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి శశిధర్ అన్నారు. వెంకటాపూర్లోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవా లయం ఆవరణలో ఆదివారం తెలంగాణ అయ్యప్ప జేఏసీ (ఐఖ్య వేధిక) సమా వేశం నిర్వహించారు. మొదట అయ్యప్ప స్వామి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం సమావేశం లో ప్రధాన ఎజెండాలైన శబరిమలైలో మౌళికవసతుల ఏర్పాట్లు, దీక్షా కాలం పాటు చేసే కార్యక్రమాలపై చర్చ, గత సంవత్సరం జేఏసీ చేపట్టిన కార్యక్రమాలు, ఇతర అంశాలపై చర్చించడం జరిగింది. సమావేశంలో పలువురు గురుస్వాము లు తమ అభిప్రాయాలను వెల్లడించారు. అయ్యప్ప మాలాధారులతో శబరిమలైలో కోట్లాది రూపాయలు ఆదాయం పొందుతున్నా అక్కడ ఎలాంటి సరైన వసతు లు, సదుపాయాలు లేవని ప్రతి సంవత్సరం అయ్యప్ప భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. అయ్యప్పస్వామి మాల ధరించిన ప్రతి అయ్యప్ప భక్తుడు అయ్యప్ప దీక్షాదారుడుగా ప్రవర్తించాలని. లోపాలను సరిచేసు కోవాలని సూచనలు చేశారు.ఈసమావేశంలో బుచ్చిరెడ్డి గురుస్వామి, దేశ్ పాండే గురుస్వామి, ప్రేమ్ గాంధీ గురుస్వామి, ఉదారి సుదర్శన్ గురుస్వామి, ప్రదీప్ గురుస్వామి, చంద్రశేఖర్ గురుస్వామి, కురుపాల విజయ్ కుమార్ గురుస్వామి, బాల్రెడ్డి, వాసుదేవరెడ్డి, కదిరేష్, కట్ట సత్యనారాయణ గురుస్వామి, బోనకుర్తి అర్జున్, నీరుడి శ్రీనివాస్ ముదిరాజ్, వెంకటేష్ గౌడ్, మన్యం, రాజునాయక్, పెద్ద సంఖ్యలో అయ్యప్ప మాలాధారులు పాల్గొన్నారు.

# జయభేరి కాలనీలో కుటుంబ సర్వే

- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పరిశీలన



సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 10)ః సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా, గండి మైసమ్మ మండలంలోని జయభేరి కాలనీలో ఎన్యుమరేటర్లు ఆదివారం కుటుంబాల వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పరిశీలించారు.

# దర్గాలో మైనారిటీ నాయకుల ప్రార్థనలు

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 10): కొడంగల్ మున్సిపల్ చైర్మన్ ఆర్. జగదీశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యంలో దర్గాలో ప్రార్థనలు నిర్వహించారు. కొడంగల్ పట్టణంలోని మహిబూబ్‌సుభానీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మున్సిపల్ చైర్మన్ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ వాహెద్, సయ్యద్ ఇసాక్‌పాష, అబ్దుల్ జబ్బార్, రహీం, అహ్మద్‌ఖాన్, అబ్దుల్ కరీం, ఎండీ.సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



దర్గాలో ప్రార్థనలు నిర్వహిస్తున్న మైనారిటీ నాయకులు

# కన్నుల పండుగగా సదర్ ఉత్సవం

★ముఖ్య అతిథులుగా అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్, అందెల శ్రీరాములు యాదవ్,అశోక్ కుమార్ యాదవ్

★ఆకట్టుకున్న దున్నపోతుల విన్యాసాలు, కళాకారులు నృత్యాలు





కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 10): కన్నుల పండుగగా సదర్ ఉత్సవాన్ని నిర్వహించారు. కందుకూరు మండల కేంద్రంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు పస్పుల పర్వతాలు యాదవ్ అధ్యక్షతన వైభంగా నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా దున్నపోతులు విన్యాసాలు, కళాకారులు నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు ఎల్గమోని అంజయ్య యాదవ్, గుర్క జైపాల్ యాదవ్, కాంటెస్ట్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్‌లు పాల్గొని మాట్లాడుతూ... పాడి పశువులతో పాటు, విద్యా, రాజకీయ, ఆర్థిక రంగాలలో యాదవులు రాణించాలని, సంఘటితంగా ఉంటే మన హక్కులను మనమే సాధించుకోవచ్చని సూచించారు.కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర నాయకులు అశోక్ కుమార్ యాదవ్,కడారి జంగయ్య యాదవ్,బర్ల జగదీశ్వర్ యాదవ్,అనిల్ కుమార్ యాదవ్, కార్పోరేటర్ మేకల కృష్ణయాదవ్, కన్నయ్యగారి గోవర్ధన్ యాదవ్, జెల్లెల లక్ష్మయ్య యాదవ్, అంబయ్య యాదవ్, పాండుయాదవ్, ఎ.శ్రీనివాస్ యాదవ్,పవన్ యాదవ్, నరేష్, వెంకటేష్,చింతలకుంట మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ, మండల మాజీ అధ్యక్షులు బాల్‌రాజ్ యాదవ్, నర్ల రామకృష్ణ, ఎలిగపల్లి లింగం యాదవ్, నర్ల రాములు, నర్సింహ,ఎన్.హన్మంత్ యాదవ్,సాటు మైసయ్య, ఎం.అంజయ్య,పాల జనార్ధన్ యాదవ్, కడారి శివశంకర్,జె.భిక్షపతి, బి.అంజనేయులు,ఎం.శ్రీనివాస్, శ్రీశైలం, రాజు,గూదె మల్లేష్ యాదవ్,సత్యం యాదవ్, కుమార్ యాదవ్, ఈ.మల్లేష్, విశ్వనాథం, జి.నగేష్,సతీష్, వెంకటేష్, బి.శ్రీనివాస్, వి.చంద్రశేఖర్,బి.వెంకటేష్ యాదవ్, యాదవ సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పర్యవేక్షించిన మేయర్ పారిజాత, కమిషనర్ సరస్వతి



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 10):మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోనీ బడంగ్పేట్ లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాతా నరసింహారెడ్డి తోపాటు కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కుల గణన సమగ్ర సర్వేతో బీసీ, ఎస్సీ ,ఎస్టీ, ఉపకులాలకు సమన్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు .ఈ సర్వేకు ప్రజలు సహకరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకునేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని అన్నారు.బి ఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని అన్నారు. పథకాలు ప్రతి పేదవాడికి అందాలనేవి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి సరస్వతి,కార్పొరేషన్ సిబ్బంది, కార్పొరేటర్లు పెద్ద భావి సుదర్శన్ రెడ్డి ,లిక్కి మమతా కృష్ణారెడ్డి, ఆర్ వో వేణుగోపాల్ రెడ్డి. మేనేజర్ నాగేశ్వరరావు. శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, నాయకులు గట్టు బాలకృష్ణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

## శాంతినగర్‌ఫేస్ -2 లో సీసీ కెమెరాల ఇనిస్టాలేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సంతోషి రాజిరెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 10) : సమాజ శ్రేయస్సులో సీసీ కెమెరాలు ఎంతో కీలకంగా వ్యవహరిస్తాయని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మూడవ వార్డు కార్పొరేటర్ సంతోషి రాజిరెడ్డి అన్నారు. ఆదివారం వార్డు పరిధిలోని శాంతినగర్ ఫేస్ 2 లో సీసీ కెమెరాల ఇనిస్టాలేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై ఇనిస్టాలేషన్ ను ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను అదుపు చేయవచ్చన్నారు. ఎక్కడ ఎలాంటి నేరాలు జరిగిన సీసీ కెమెరాలలో ఆధారాలు నిక్షిప్తమవుతాయన్నారు. గతంలో సీసీ కెమెరాలు లేని కారణంగా నేరాలు చోటుచేసుకుంటే వాటిని పరిష్కరించడంలో పోలీసులకు ఇబ్బందులు ఎదురయ్యేవని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం సీసీ కెమెరాల సహకారంతో ఎక్కడ ఎలాంటి ప్రమాదం, నేరాలు, అసాంఘిక కార్యక్రమాలు జరిగినా తక్షణమే వాటిని పరిష్కరించడానికి పోలీసులకు సులువు అవుతుందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ ఫేస్ -2 అధ్యక్షులు కొండయ్య, ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాఘవేందర్, అశోక్, భూపతిరెడ్డి, శ్రీనివాస్ రావు, కుమార్, రెడ్డయ్య, ప్రభాకర్, నర్సింలు, డేనియల్ కుమార్, లలిత, అనిత తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి 10వ జోనల్ లెవల్ స్పోర్ట్స్ మీట్

క్రీడాపోటీల్లో పాల్గొననున్న 1125 మంది విద్యార్థులు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 10): ఫరూఖ్‌నగర్ మండలంలోని గురుకుల పాఠశాలలో నేటి నుండి 10వ జోనల్ లెవల్ స్పోర్ట్స్ మీట్ ఈవెంట్స్ ఈనెల 14 వరకు జరగనున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విద్యుల్లత తెలిపారు. ఈ జోనల్ లెవల్ స్పోర్ట్స్ మీట్‌లో విద్యార్థిని, విద్యార్థులకు వాలీబాల్, బ్యాట్మింటన్, కబడ్డీ, హ్యాండ్ బాల్, ఖోఖో, టెన్నిస్, చెస్, క్యారమ్ వంటి పోటీలను నిర్వహిస్తారన్నారు. కమ్మదనం గురుకులంలో నిర్వహించే ఈ పోటీలకు మేడ్చల్ మల్గాజ్‌గిరి, జగద్గిరిగుట్ట, చేవెళ్ల, బంట్వారం, మొయినాబాద్, శంకర్‌పల్లి, మహేశ్వరం, ఆమన్‌గల్, నల్లకంచ, గౌలిదొడ్డి, నార్సింగి, సరూర్‌నగర్ గురుకులాలకు చెందిన 1125 మంది విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పలువురు ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 10)ః మణికొండ మున్సిపల్‌లోని కౌన్సిలర్లు భాద్యతలు చెప్పట్టి దిగ్విజయంగా 5 సంవత్సరాలు పూర్తి కావడంతో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ కౌన్సిలర్స్‌తో కలిసి కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 10) : శంషాబాద్ ఎస్ఎస్ ఆర్ గార్డెన్ లో కృతం వారి వివాహ వేడుకల్లో నూతన వధూవరులు శ్రావణి, శ్రీనివాస్ యాదవ్‌ల వివాహానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు.

## శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ పోచమ్మ విగ్రహ లా ప్రతిష్టాపన

★ఆలయలను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది..

★భారతీయ జనతా పార్టీ నాయకులు అందెల శ్రీరాములు యాదవ్



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 10): 27 డివిజన్ కృష్ణా హోమ్స్ కాలనీలో శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ మరియు పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం.మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ కృష్ణ హోమ్స్ కాలనీలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని దేవీ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్క హిందువు ఆలయంలో పరిసర ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వరుసగా హిందూ ఆలయాలపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. అలాగే కాలనీవాసులు అందరికీ నూతన ఆలయాలు నిర్మించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి, నిర్మల సునీత శ్రీకాంత్ గౌడ్,కాలనీ అధ్యక్షులు నరేందర్, ఉపాధ్యక్షులు వెంకటేష్, బీజేపీ బీజేవైఎం నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## సర్వేలో తప్పులు లేకుండా చూడాలి

★ ఎంపీడీవో బాల శంకర్ ★ నోములలో ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలన



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 10) : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యుమరేటర్లు, సిబ్బంది అంకిత భావంతో సర్వే పూర్తి చేయాలని ఎంపీడీవో బాల శంకర్ అన్నారు. ఆదివారం మండలంలోని నోముల గ్రామంలో సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను ఎంపీడివో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందుకు వెళ్లాలన్నారు. సర్వే ప్రక్రియలో ఎన్యుమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సర్వేపై ప్రజల్లో ఏమైనా సందేహాలుంటే తక్షణమే నివృత్తి చేయాలన్నారు. ఇచ్చిన ప్రొఫార్మాలో సమాచారాన్ని క్రోడికరించాలన్నారు. గ్రామంలో అన్ని కుటుంబాలను సమగ్రంగా వివరాలు సేకరణ చేయాలని ఎన్యూమరేటర్లకు ఆదేశించారు. సర్వే నిమిత్తం ఎన్యూమరేటర్లు సందర్శించినప్పుడు తమ పూర్తి సమాచారాన్ని అందించి ఎన్యూమరేటర్లకు సహకరించాలని ప్రజలను ఆయన కోరారు. సర్వేలో పంచాయతీ కార్యదర్శి సుభద్ర దేవి, ఎన్యుమరేటర్లు తదితరులు ఉన్నారు.

# అనంత పద్మ నాభ స్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి నగేష్ భీమపాక...



అనంతపద్మనాభ స్వామిని దర్శించుకుంటున్న హైకోర్టు న్యాయమూర్తి నగేష్ భీమపాక.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(నవంబర్ 10) :
తెలంగాణ రాష్ట్రంలోని వైష్ణవ క్షేత్రాలలో ప్రసిద్ధి క్షేత్రమైన అనంతగిరి అనంత పద్మ నాభ స్వామిని ఆదివారం రాష్ట్ర హై కోర్టు న్యాయ మూర్తి నగేష్ భీమపాక దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ముందుగా జిల్లా కేంద్రంలోని అనంతగిరి హరిత రిసార్ట్ కు విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ శాఖ వారిచే గౌరవ వందనం స్వీకరించారు. అదేవిధంగా మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల మధ్య దేవస్థానం ఇఓ



హైకోర్టు న్యాయమూర్తి నగేష్ భీమపాకకు మొక్క అందజేస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్.

నరేందర్, ఆలయ అర్చకులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. అనంత పద్మనాభ స్వామికి తులసి దళ సేవలు, అర్చనలు నిర్వహించారు.వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామి వారి జ్ఞాపికను బహుకరించారు.

ఈ కార్యక్రమంలో ఆగనూర్ శ్రీనివాస్, ప్రధాన అర్చకులు శేష గిరి, పద్మ నాభం తదితరులు పాల్గొన్నారు.



హైకోర్టు న్యాయమూర్తి నగేష్ భీమపాకకు పోటో అందజేస్తున్న ఆలయ అధికారులు, అర్చకులు.

## మృతురాలి అంత్యక్రియలకు ఎస్‌కేఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం...



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

మర్పల్లి,మేజర్‌న్యూస్(నవంబర్ 10)ః మర్పల్లి మండల పరిధిలోని నర్సాపూర్ పెద్దతండాకు చెందిన మాజీ సర్పంచ్ ధరమ్ సింగ్ తల్లి జూకబాయి అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందింది. అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి జూకబాయి అంత్యక్రియలకు 5 వేల రూపాయలు పంపగా పంచలింగాల్ మాజీ సర్పంచ్ సనగారి సురేందర్ రెడ్డి ఆదివారం నర్సాపూర్ తండాలోని మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పోతిగంటి మల్లారెడ్డి, మన్నే రమేశ్, తండా వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంభ ఇంటింటి సర్వేకు ప్రజలు సహకారం అందించాలి

● సమగ్ర సర్వేలో ప్రజలు స్వచ్ఛందంగా వివరాలు వెల్లడించాలి ● కార్పొరేటర్ బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి
పీర్జాదిగూడలో కొన సాగుతున్న సమగ్ర సర్వే



పీర్జాదిగూడ కార్పొరేషన్ 3వ డివిజన్‌లో సమగ్ర సర్వేలో పాల్గొన్న కార్పొరేటర్ బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 10)ః సమగ్ర కుటుంభ ఇంటింటి సర్వేకు ప్రజలు సహకారం అందించాలని పీర్జాదిగూడ నగరపాలక సంస్థ 3వ డివిజన్ కార్పొరేటర్ బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని బాలాజీ ఎంక్లేవ్‌లో చేపట్టిన సర్వేలో అధికారులతో కార్పొరేటర్ పర్యటించి సమగ్ర సర్వేలో పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ... ప్రజలు స్వచ్ఛందంగా సర్వే వివరాలు అధికారులకు వెల్లడించాలని కోరారు. సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాది. రాజకీయ, కులగణన సర్వే వివరాలను సేకరించి పక్కాగా నమోదు చేయాలని అదికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భవానిమాత ఆలయంలో అమ్మవారి ప్రత్యేక అభిషేకంలో మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్



యాలాల మేజర్ న్యూస్ (నవంబర్ 10)ః మండల కేంద్రంలో శ్రీ భవానిమాత ఆలయంలో అమ్మవారి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న యాలాల్ మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ అమ్మవారికి ప్రత్యేక అర్చన అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాస్కరా చారి,రాపోలు రాములు, ఉప్పరి యాదప్ప, అన్నారం రాజు, చాకలి బాలరాజ్, కిషన్ రావు, పండల ప్రభాకర్, మంగలి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాపోలు రాములు జన్మదిన వేడుకలు





మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 10)ః బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీ సంక్షేమ సంఘం సమైక్య చైర్మన్ రాపోలు రాములు జన్మదిన వేడుకలు ఆదివారం ఆయన నివాసం వద్ద ఘనంగా జరిగాయి.రాపోలు రాములు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిలుగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాపోలు రాములుకాలనీల సంక్షేమ సంఘం అభివృద్ధికి పాటు పడటమే కాకుండా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు.అనంతరం సంక్షేమ సంఘం సమైక్య చైర్మన్‌రాపోలు రాములు మాట్లాడుతూ బోడుప్పల్ లో నీటి ఎద్దడి ఏర్పడినపుడు కాలనీల సంక్షేమ సంఘం సహకారంతో కొంత మేర నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సంక్షేమ సంఘం నిస్వార్థంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,కార్పొరేటర్లు బొమ్మకు కళ్యాణ్, రాసాల వెంకటేష్ యాదవ్, చీరాల నరసింహ, నాయకులు దానగళ్ళ యాదగిరి,నత్తి మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దాతలు భాగస్వాములు కావడం అభినందనీయం

– చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



భూగర్భ డ్రైనేజీని కొబ్బరి కాయ కొట్టి ప్రారంభిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్ 10) : మున్సిపాలిటీ అభివృద్ధిలో దాతలు భాగస్వామ్యం కావడం అభినందనీయమని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ సూర్య నగర్ కాలనీలో కొంత మంది దాతల సహకారంతో నిర్మించిన భూగర్భ డ్రైనేజీని ఆదివారం దాతలతో కలసి కొబ్బరి కాయ కొట్టి చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుకు కాలనీలోని దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. మున్సిపాలిటీలోని ప్రతి కాలనీలో అసోసియేషన్ సభ్యులు కాలనీలోని మౌలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. సూర్య నగర్ కాలనీలోని దాతలు నర్సింహులు, ఆనంద్ రెడ్డి, సాయి, శ్రీనివాస్ రావు,



దాతలను శాలువాలతో సత్కరించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

యాదగిరి, షకిల్, రుక్మరెడ్డిలు దాదాపు 1లక్ష రూపాయల నిధులతో 50 మీటర్ల భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేసుకోవడం హర్షనీయమని, ఈ మేరకు వారిని చైర్మన్ శాలువాలతో సత్కరించారు. అనంతరం కాలనీ వాసులకు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి, రూప, మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



కాలనీ వాసులకు జ్యూట్ బ్యాగులు పంపిణీ చేసిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

# క్రికెట్ టోర్నమెంట్ కేసారం కింగ్స్ టీమ్‌కు మొదటి బహుమతి

● బహుమతులు అందజేసిన చైర్ పర్సన్ మంజుల

వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 10)ః యువత చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఆదివారం సిడ్ స్పోర్ట్స్ క్రికెట్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో దన్నారంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి చైర్ పర్సన్ ముఖ్య అతిథిగా హాజరైనారు. అక్టోబర్ 2న ప్రారంభమైన ప్లాటినం కప్, గోల్డ్ కప్, సిల్వర్ కప్ క్రికెట్ టోర్నమెంట్లో ప్లాటినం కప్ విజేతలుగా నిలిచిన కేసారం కింగ్స్ టీమ్, చేవెళ్ల ఇబ్రహీంపల్లి టీమ్ రన్నర్స్‌గా నిలిచారు. గోల్డ్ కప్ నుండి వికారాబాద్ గోపాల్ 11 టీమ్ విజేతలుగా, రన్నర్‌గా అన్ లిమిటెడ్ స్పోర్ట్స్ సంగారెడ్డి టీమ్ నిలిచారు. అలాగే సిల్వర్ కప్ విజేతలుగా మహావీర్ హాస్పిటల్ టీమ్ విజయం సాధించగా, ఎస్ఏపి క్లబ్ టీమ్ రన్నర్‌గా నిలిచింది. ఫైనల్‌లో గెలిచిన అన్ని టీమ్‌లను చైర్ పర్సన్ మంజుల రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ద సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మాజీ గ్రంథాలయ చైర్మన్ హఫీజ్, టోర్నమెంట్ నిర్వాహకులు శ్రీధర్, నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న చైర్‌పర్సన్ మంజుల, కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి

# సీఎం రేవంత్ రెడ్డిపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

● వికారాబాద్ పిఎస్‌లో ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు




పిఎస్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(నవంబర్ 10): మాజీ సీఎం చంద్రశేఖర రావుపై అసభ్యకరంగా అన్ పార్లమెంటరీ భాషలో బూతులు మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడ్డ సీఎం రేవంత్ రెడ్డి పైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ వికారాబాద్ నాయకులు వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అశోక్, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నాగారం మున్సిపాలిటీలో 25 మంది కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకుల బీజేపీలో చేరిక...

## మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అభినందనలు



కీసర, మేజర్ న్యూస్ (నవంబర్ 10):నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీలో కాంగ్రెస్ మరియు టీఆర్ఎస్ పార్టీలకు చెందిన వివిధ హోదాలలో పనిచేసిన 25 మంది నాయకులు మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బీజేపీ పార్టీలో చేరారు. ఈటల రాజేందర్ బీజేపీలో చేరిన వారికి అభినందనలు తెలియజేస్తూ, "బీజేపీలో మీ ప్రవేశాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని, మీ ఉత్తమ నిబద్ధత మరియు సమర్థ నాయకత్వం బీజేపీ పార్టీకి ఎంతో మేలును తీసుకురాగలవని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో దేశ అభివృద్ధి, సమగ్రత మరియు ప్రజల సంక్షేమం కోసం మనం కలిసి ముందుకు సాగుదాం అని అన్నారు. ఈ కార్యక్రమ ంలో బీజేపీ జిల్లా రూరల్ అధ్యక్షులు విక్రం రెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, జిల్లా రూరల్ బీజేపీ ప్రధాన కార్యదర్శి తిరుమ లరెడ్డి, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, నాగారం మున్సిపల్ బీజేపీ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, రామక్క పేట రవీందర్ రెడ్డి తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# సన్ బుడోకాన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో గ్రేడింగ్ టెస్ట్ - విద్యార్థులకు బెల్ట్ ప్రదానం



కీసర, మేజర్ న్యూస్ (నవంబర్ 10):దమ్మాయి గూడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజాసాయి కాలనీలో సన్ బుడోకాన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో గ్రేడింగ్ టెస్ట్ విజయవంతంగా నిర్వహించబడింది. ఆసియా చీఫ్ మాస్టర్ పరమేష్ రెడ్ బెల్ట్ ముఖ్య అతిథిగా హాజరై, నామాల మనస్వి, నాయర్ ఆదిరా, లింగాల వైష్ణవి, లింగాల వర్షిత, లింగాల సాయిచరణ్ అనే విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు బెల్టులను ప్రదానం చేశారు. మాస్టర్ చీర్యాల జంగయ్య మాట్లాడుతూ, మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ద్వారా విద్యార్థులు శారీరక దారుఢ్యం, ఆరోగ్యం, జ్ఞాపకశక్తి, చురుకుదనం, ఏకాగ్రత, క్రమశిక్షణ వంటి సుగుణాలను అలవర్చుకోవచ్చని వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ పిల్లలు కరాటే శిక్షణలో పురోగతి సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అలాగే, మరిన్ని విద్యార్థులు ఇలాగే శిక్షణ పొందాలని ఆకాంక్షించారు.

# నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన పృధ్వీరాజ్‌కు సన్మానం

★ బీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నౌసు యాదగిరి



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 10) : మండలంలోని బండలేమూర్ గ్రామానికి చెందిన జోగు పృధ్వీరాజ్ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాలలో నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడంతో ఆదివారం బీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నౌసు యాదగిరి పృధ్వీరాజ్‌ను శాలువతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. ఎంతో కష్టపడితే కానీ ఒక్క ఉద్యోగం కూడా సాధించని ఈ రోజుల్లో ఒకే సారి నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అనేది సాధారణ విషయం కాదని, ప్రతి ఒక్కరు పృధ్వీరాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని యువతకు సూచించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మహనీయులు జ్యోతిభా పూలే, అంబేద్కర్‌లాంటి జీవితాలను అధ్యయనం చేసి వారి చూపిన మార్గంలో ముందుకు సాగినప్పుడే మన జీవితాలు బాగుపడతాయని వివరించారు. పృధ్వీరాజ్‌కు బీటీఎఫ్ రాష్ట్ర కమిటి పక్షాన అభినంధనలు తెలుపుతున్నట్లు యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు కొంకణి విజయ్, ఆకారపు అరుణ్, జోగు చిరంజీవి, గడ్డం ప్రభాకర్, జోగు స్వామి, జోగు రాకేష్ పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయంలో 18 నుంచి మూడవ దశ కౌన్సిలింగ్




రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ ) వ్యవసాయ, ఉద్యాన డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం జరుగుతున్న స్పెషల్ కోట మొదటి దశ కౌన్సిలింగ్ ఆదివారం తో పూర్తయింది. రెండు దశల్లో జరిగిన రెగ్యులర్ కోట కౌన్సిలింగ్ అలాగే ఆదివారంతో పూర్తయిన మొదటి దశ స్పెషల్ కోట కౌన్సిలింగ్ తర్వాత వ్యవసాయ, అనుబంధ కోర్సుల్లో సుమారు 213 ఖాళీలు ఏర్పడినట్లు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డి. శివాజీ తెలిపారు. ఈ కోర్సుల్లో ఏర్పడిన ఖాళీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి అని అన్నారు బీఎస్సీ(హానర్స్) అగ్రికల్చర్ - 80, బీవీఎస్సీ - 08, బీఎస్సీ (హానర్స్) హార్టికల్చర్ - 70 బీఎస్సీ కమ్యూనిటీ సైన్స్ - 40, బిటెక్ ఫుడ్ టెక్నాలజీ - 15. ఈనెల 18 నుంచి జరిగే మూడవ దశ కౌన్సిలింగ్ ద్వారా ఈ కోర్సులలో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయనున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు. మూడవ దశ కౌన్సిలింగ్ షెడ్యూలు, వివిధ కోర్సుల్లో ఏర్పడిన ఖాళీలు తదితర వివరాలు విశ్వవిద్యాలయ వెబ్సైట్ %ఱఱఱ.జూయ్ఖబ.వనబ.అఅ% లో పొందవచ్చు అని ఆయన వివరించారు. మెరిట్ ఆధారంగానే వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ విశ్వవిద్యాలయంలోని డిగ్రీ కోర్సులలో ఏర్పడిన రెగ్యులర్ కోట ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లోని డిగ్రీ కోర్సుల ప్రవేశాల్లో ఎలాంటి దళారుల ప్రమేయం ఉండదని వారి మాయ మాటలు నమ్మి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మోసపోవద్దని ఆయన సూచించారు.

# జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి

**● తెలంగాణలో కులగనన చేయడం హర్షనీయంబీసీ రిజర్వేషన్లు పెంచాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి ● రాబోయే స్థానిక ఎన్నికలలో కుల ప్రతిపాదికన రిజర్వేషన్లు అమలుపర్చాలి ● అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య**



మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 10)ః జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య అన్నారు. ఈ మేరకు మైసయ్య ఆధ్వర్యంలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించే కార్యక్రమం 299 ఆదివారాలుగా బోడుప్పల్లో విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు కల్పించకపోవడంతో రాజకీయంగా, సామాజికంగా దళిత బహుజనులు వెనుకపడి పోతున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కులగనన చేయడం హర్షనీయమని, రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభించినందుకు సి ఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కులగనన పారదర్శకంగా జరగడమే కాకుండా రాబోయే స్థానిక ఎన్నికలలో కుల ప్రతిపాదికన రిజర్వేషన్లు అమలుపరచాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం తరపున ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేస్తున్నామని నత్తి మైసయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, శ్రీరాములు, జ్ఞానేశ్వర్,గరుగుల యాకయ్య, రాజేష్,త్రినేత్ర తదితరులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ అద్యక్ష రేసులో మల్లేష్ గౌడ్ సైతం..?

**● కొందుర్గు పార్గీ వర్గాల్లో సరైనోడేనంటూ కితాబులు**

కొందుర్గు, మేజర్ న్యూస్(నవంబర్10)ః రాజకీయంగా అభివృద్ధి సాధించాలంటే.. ఆ వ్యక్తికి కావాల్సింది నలుగురికి సహాయ పడే తత్వం.. తన శక్తి సామర్థ్యాల మేర ప్రజలకు అండగా నిలడటం.. అంతే కాకుండా నమ్మకంగా పార్టీనీ, పార్టీ జెండాను, నాయకులను మన్మకొని ముందుకు సాగడం లాంటివి ప్రత్యేకమైన అంశాలు. ఇలాంటి లక్షణాలు ఉన్న ఏ వ్యక్తి అయినా రాజకీయంగా ముందడుగు వేయడం చాలా సులువు.. అలాంటి వారికి రాజకీయ పధవులు వాటంతట అవే వెతుక్కుంటూ వస్తాయని చెప్పడంలో అతిశ యోక్తి లేదు. ఇలాంటి కోవలేనే కొందుర్గు కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష రేసులో పర్వతాపూర్ మల్లేష్ గౌడ్ ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ కొనసాగుతుంది..

**శంకరన్న భక్తుడే..మల్లేష్ గౌడ్**

మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామానికి చెందిన మల్లేష్ గౌడ్ మొదటి నుంచి ప్రస్తుత షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భక్తుడనే మండల ప్రజల నుంచి వచ్చే మాట. పరిస్థితులను బట్టి పార్టీ మార్పులు జరిగాయే తప్ప ఏనాడు మల్లేష్ గౌడ్ శంకర్‌ను వీడి పోలేదు. ఏ సమావేశం జరిగినా.. ఏ కార్యక్రమంలో చూసుకున్న తనదైన శైలిలో మల్లేష్ గౌడ్ ముందు కనిపిస్తాడు. ఎమ్మెల్యే నోట సైతం పలు సందర్భాల్లో ఆయనకు ఇచ్చిన ప్రధాన్యత చాలా గొప్పగా కనిపిస్తుంది.



ఎన్నికలకు ముందు .. తర్వాత ఏ కార్యక్రమంలోనైనా తనకంటూ ఓ ప్రత్యేక ముద్ర వేసుకున్న మల్లేష్‌గౌడ్ పేరు ఇప్పుడు మండల కాంగ్రెస్ పార్టీలో బలంగా వినిపిస్తుంది.

**అధ్యక్ష రేసులో మల్లేష్ గౌడ్ సైతం..**

కొందుర్గు కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష రేసులో మల్లేష్ గౌడ్ ఉన్నట్లు పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ కొనసాగుతూ వస్తుంది. ఓ వైపు పార్టీ కార్యక్రమాలు, మరోవైపు ఎమ్మెల్యేకు దగ్గరి సానిహిత్యం ఉండటం, రాజకీయంగా ఓ ప్రత్యేక ముద్ర వేసుకున్న మల్లేష్ గౌడ్‌కు రాబోయే రోజుల్లో కొందుర్గు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావచ్చనే అనుమానం కలిగిస్తుంది. ఏది ఏమైనా పార్టీ కోసం, పార్టీ జెండా కొసం, నాయకుని కోసం పనిచేసే వారికి రాజకీయంగా మంచి భవిష్యత్తు ఉంటుంది. అలాంటి కోవలోనే పర్వతాపూర్ మల్లేష్ గౌడ్ ఉన్నట్లు తెలుస్తుంది. ఇక్కడి స్థానం ఎప్పుడు ఖాళీ అవుతుంది.. తర్వాత ఆ పదవి ఎవరిని వరిస్తుందో కానీ ప్రస్తుతం కొందుర్గు మండల కాంగ్రెస్ కార్యాకర్తల్లో మాత్రం ఈ చర్చ కొనసాగుతూ వస్తుంది. కష్టపడే వారికి పార్టీ పదవి వస్తే బాగుంటుందని మనం ఆశిద్దాం..

## ఇంటింటి కుటుంబ సర్వేలో కుటుంబ సభ్యుల సహకారం అవసరం

**● కలెక్టర్ గౌతమ్ పొట్రు**



సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతం పోట్రూ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 10)ః

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా కుటుంబ సభ్యుల వివరాలను సేకరిస్తున్న అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం జిల్లాలోని నిజాంపేట్ బాచుపల్లిలో సర్వేను పరిశీలిస్తూ, ఆయన ఎన్యుమరేటర్లకు ప్రొఫార్మాలు సరిగా నింపడం, కోడింగ్ తప్పుడు లేకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సూపర్ వైజర్లను ప్రొఫార్మాలలోని సమాచారాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేటర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ షాబిర్ అలీ, ఎమ్మార్వో పూల్ సింగ్, నోడల్ ఆఫీసర్ ఇందిరా, సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ కలెక్టరేట్‌ల...

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

**మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (నవంబర్,10): మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు జిల్లా యంత్రాంగం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, మరియు కుల సర్వేలో పాల్గొనడం వల్ల సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించవలసిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన ఎంపీ ఈటల



కీసర,మేజర్ న్యూస్( నవంబర్ 10):నాగారం మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ సుమిత్ర సూర్య నారాయణ(సురేష్) దంపతుల కుమార్తె ప్రియాంక, బ్రహ్మ స్వరూప్ ల వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరై నూతన వధూ వరులకు ఆశీస్సులు అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## రూ2 లక్షల ఎల్‌ఓసి బాధితులకు అందజేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



బాధితులకు రెండు లక్షల రూ.. ఎల్ ఓ సి అందజేసిన మాజీ మంత్రి.

బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 10):మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని సుభాన్ పూర్ గ్రామానికి చెందిన షేక్ సమీద్ గత కొంతకాలంగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నారని సమీద్ కు మెరుగైన చికిత్స కోసం పంజాగుట్టలోని నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారని ఆర్థిక పరిస్థితులు బాగోలేదని స్థానిక శాసనసభ్యురాలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి అభ్యర్థించగా, ఆమె రెండు లక్షల రూపాయలకు ఎల్‌ఓసి ని మంజూరు చేయించి లబ్ధిదారులకు అందజేశారు. మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుడు మాట్లాడుతూ... పిలిస్తే పలికే అమ్మలాంటి మనసున్న మహారాణి మా సబితమ్మా అని మాకు ఇలా సమస్య ఉందని చెబితే వెనువెంటనే సంబంధిత డాక్టర్లకు ఫోన్ చేసి సమీద్ కు మెరుగైన వైద్యం అందించాలని సూచించారని అలాగే రెండు లక్షల రూపాయలు మంజూరు చేశారని వారికి మేము రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.

## సమాజానికి చేసిన సేవే మంచిపేరు తెస్తుంది ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 10): ప్రతి వ్యక్తి తనవంతుగా సమాజానికి చేసిన సేవ ద్వారానే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఉమ్మడి కొందుర్గు మండల ఎంఈవో కృష్ణారెడ్డి బదిలీ సందర్భంగా పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో ఏఎస్‌పి ఫంక్షన్‌హాల్‌లో వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి కొందుర్గు మండలంలోని పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థులకు ఎంఈవో కృష్ణారెడ్డి ఎనలేని కృషి చేశారన్నారు. ప్రతి మనిషి పుట్టిన వెంటనే గొప్పవారు కారని, వారు చేసిన మంచి పనులే వారిని గొప్పవారిగా తీర్చి దిద్దుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు అగ్గనూరు బస్వం, చంద్రశేఖర్, సత్యనారాయణ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, జమృద్ ఖాన్, అందె మోహన్, రాయికల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కీసరలో రోడ్డు ప్రమాదం - వ్యక్తి మృతి



కీసర, మేజర్ న్యూస్ (నవంబర్, 10): ఆదివారం రోజు ఉదయం 11.30 గంటల సమయంలో నల్ల పెంటయ్య (50), కుషాయిగూడ, కాప్రా మండలం నివాసి, తన స్కూటీ (టీఎస్08-కేడీ-0452) పై కుషాయిగూడ నుండి తన సొంత ఊరు వరదరాజ్ పూర్, మర్కుక్ మండలం, సిద్దిపేట జిల్లాకు వెళ్తుండగా మార్గమధ్యంలో కీసర గ్రామంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు దగ్గరలో ప్రమాదం జరిగింది.వెనుక నుండి అతివేగంగా వచ్చిన టిప్పర్ లారీ (టీఎస్ 08-యుఈ-7667) డ్రైవర్ కదారి రాజు, జాగ్రత్తగా డ్రైవ్ చేయకపోవడంతో పెంటయ్యను ఢీకొట్టాడు. ఈ దెబ్బతో పెంటయ్య తలకు తీవ్ర గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై కీసర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోందని కీసర ఇన్స్పెక్టర్ ఎ. వెంకటయ్య పేర్కొన్నారు.

# ఓటరు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 10): బూత్ లెవెల్ ఆఫీసర్స్ (బీవోఎల్)లు ఓటరు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయలని కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం–2025లో భాగంగా ఆదివారం మహే శ్వరం నియోజకవర్గం–50

- కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి
- ఓటర్ నమోదు ప్రత్యేక డ్రైవ్‌ను పరిశీలించిన ఆర్డీవో
- 18 సంవత్సరములు నిండిన వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

కందుకూరు డివిజన్‌లోని కందుకూరు మండలం కొత్తూర్‌లో బూత్ నెం.507, 508లు, మహశ్వరం మండలం సిరిగిరిపురంలో, తుక్కుగూడ మున్సిపాలిటీలో పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించారు. ఫారం 6,7,8 నమోదు, సవరణ, తొలగింపు దరఖాస్తులను తీసుకొని ఎరోనెట్ అప్డేట్ క్షుణ్ణంగా చేయాలని అన్నారు. జనవరి 1, 2025 నాటికి ప్రామాణికంగా 18 సంవత్సరాలు వారు మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అర్హులని, దరఖాస్తు, చేసుకోవడానికి నవంబర్ 28, 2024 వరకు ఉందని ఆర్డీవో తెలిపారు.శని ఆదివారాలలో ప్రత్యేక ప్రచార కార్యమాలలో తేదీలలో బీఎల్‌వోలు ఉదయం 9 గంటల నుండి సాయత్రం 5 గంటల వరకు ధరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాహసీల్దార్ కె.గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజు హక్కుల సాధనకై కృషి చేద్దాం

★ ముదిరాజ్ మహసభ మండల అధ్యక్షులు పిట్టల పాండు పాండు ★మండల పూర్తి స్థాయి కమిటీ వెల్లడి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 10): ముదిరాజ్ హక్కుల సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని ముదిరాజ్ మహసభ మండల అధ్యక్షులు పిట్టల పాండు ముదిరాజ్ అన్నారు. ముదిరాజ్ మండల మహసభ పూర్తి స్థాయి కమిటీని గౌరవ అధ్యక్షులు కాకి రాములు, అడ్వైజరీ కమిటీ సభ్యులు కాకి దశరథ ముదిరాజ్, భూసరమోని అంజయ్య, గొర్రెంకల యాదయ్య, మేల్ల శ్రీశైలం,ఎడ్ల సుదర్శన్, డిల్లీ గణేష్ ల సమక్షంలో మండల ముదిరాజ్ కమిటీ ప్రకటించారు.ప్రధానకార్యదర్శులు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, కొర్వి సురేందర్ ముదిరాజ్, యూత్ అధ్యక్షులు కాకి మధుసుధన్,మత్స్య కార్మిక శాఖ అధ్యక్షులు పులగాజుల లింగం,సోషల్ మీడియా అధ్యక్షులు సన్నీళ్ల సత్యనారాయణ, కోశాధికారి సన్నీళ్ళ వెంకటేష్, ఉపాధ్యక్షులు నల్లి సుదర్శన్,అంబటి యాదగిరి, సనీళ్ల నరేందర్, రొట్టెల కృష్ణ, సీహెచ్.రవిందర్, పిట్టల యాదయ్య, డిల్లీ యాదయ్య, ఈసరి శ్రీనివాస్,అనెమోని హరికృష్ణ, కార్యదర్శులు నీలం యాదగిరి, జి.శ్రీను,ఎస్, నర్సింహ, పి.శ్రీను,పి.రమేష్,ఎన్.వెంకటేష్,పి,యాదయ్య, ఉప కోశాధికారి ఎడ్ల మహేందర్, యూత్ ప్రధానకార్యదర్శి మామిళ్ల ప్రవీణ్, ఉపాధ్యక్షులు నీలం వెంకటేష్, తాళ్ల నరేందర్, డిల్లీ బాలకృష్ణ, మెరుగు రాజు,



కార్యద ర్శులు కె.నర్సింహ,ఎ.నర్సింహ,పి.మదన్ మోహన్,పిట్టల భాస్కర్, వనం రాఘవేందర్‌లను ప్రకిటించారు. కార్యక్రమంలో పి.బాల్‌రాజ్, ఎ.వెంకటేష్,పి.మల్లేష్, డి.జంగయ్య, యాదయ్య, డిల్లి అనిల్ పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గోన్న ఎమ్మెల్యే





కాప్రా,మేజర్ న్యూస్ : హనుమాన్ విగ్రహానిర్మాణ సమితి,కుషాయిగూడ బజరంగ్ దళ్ సంయుక్త అధ్వర్యంలో అదివారం కుషాయిగూడ బస్ స్టాండ్ వద్ద అభయాంజనేయ స్వామి విగ్రహా శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గోన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భక్తుల కోరికలు తీర్చే అభయాంజనేయస్వామి క్షేత్ర పాలకుడి విగ్రహాన్ని కుషాయిగూడ లో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ బొంతు శ్రీదేవి,మాజీ కార్పోరేటర్ సింగిరెడ్డి దన్ పాల్ రెడ్డి,కుషాయిగూడ వెల్పేర్ అసోసియేషన్ ప్రదాన కార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్,బజరంగ్ దళ్ నాయకులు చల్లా ప్రభాకర్,నాయకులు తాళ్ల వెంకటేష్ గౌడ్,తాళ్ల అనంద్ గౌడ్,సారా అనిల్ కుమార్ ముదిరాజ్,బత్తుల శ్రీకాంత్ యాదవ్, నవిన్ తదితరులు పాల్గోన్నారు.

# ప్రకృాతితో మమేకమమేకమవ్వడమే కార్తీక వన సమారాధనలు : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : జమ్మి, ఉసిరి చెట్లు మధ్య శివ కేశవులను ఆహ్వానించి బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు పరివార సభ్యులతో కలిసి ఆరాధించి ప్రకృాఎతితో మమేకమమేకమవ్వడమే కార్తీక వన సమారాధనలు అని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 128 చింతల్ డివిజన్ హెచ్ఎంటి కాలనీలో నిర్వహించిన కుమ్మర (శాలివాహన) కార్తీక వనభోజన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ మట్టికి ప్రాణం పోస్తూ కుండలను తయారు చేయడమే కాదు, కధన రంగంలో తమ పరాక్రమాన్ని చాటిన వంశం శాలివాహన వంశం అని అన్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.

# బీజేఎంసీలో ఎన్యుమరేషన్ ప్రక్రియలో పాల్గొన్న కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 10) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో సమగ్ర ఇంటింటి సర్వేకు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. ఆదివారం కార్పోరేషన్ పరిధిలోని ఐదవ డివిజన్‌లోని ఫోర్ట్ వ్యూ కాలనీ అపార్టుమెంట్, 16 వ డివిజన్ లక్ష్మినగర్ కాలనీలో, 17 వ డివిజన్ బాలాజీనగర్‌లో సమగ్ర కుటుంబ సర్వే ఎన్యురేషన్ ప్రక్రియను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ మేరకు అధికారులని సమన్వయం చేసుకొని పని చేస్తున్నట్లు వెల్లడించారు. వివరాల సేకరణలో ఎలాంటి తప్పు లేకుండా చూసుకోవాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తితే ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# కారు బోల్తా పడి ఇద్దరు వ్యక్తులు దుర్మరణం



యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 10 ): శ్రీశైలం హైవే రోడ్డు, ముచ్చర్ల గేటు సమీపం, హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో కారు బోల్తా పడి ఇద్దరు వ్యక్తులు మరణించిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహేంద్ర ఎక్స్ యు వి 500 నెం. టీఎస్ – 09 ఈ హెచ్ –0362 అనే కారును, మెహిదీపట్నంలోని ఒక ట్రావెల్స్ లో అద్దెకు తీసుకుని శ్రీశైలం డ్యాం సందర్శనార్థం వెళుతుండగా, ఆదివారం తెల్లవారుజాము సుమారు మూడు గంటల (గం.2.45 ఏ ఎం ) ప్రాతంలో అబ్దుల్ సమీర్ %ూ/శీ% అజీమ్ కారు నడుపుతుండగా మార్గ మధ్యలో ముచ్చర్ల గేటు సమీపంలో కారు బోల్తా పడింది. కారులో ఉన్న ఇంతి యాజ్ ఖాన్ %ూ/శీ% ఎండి జుబేర్(18), నాయబ్ %ూ/శీ% షరీఫ్ (18) తలకు తీవ్ర గాయలు అయి రక్తం కారుతుండడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మరణించారు. కారులో ఉన్న మరో ఐదు మంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. చనిపోయిన వారి స్వస్థలం పహాడీ షరీఫ్ గా, కారులో ఉన్న అందరూ స్నేహితులుగా గుర్తించిన పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మన్సూరాబాద్, వీకర్ సెక్షన్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కాసాని అశోక్ యాదవ్

హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్ డివిజన్ వీకర్ సెక్షన్ కాలనీ సంక్షేమ భవనంలో ఆదివారం నిర్వహించిన కాలనీ కార్యవర్గ సభ్యుల సమావేశంలో స్థానికుల అభిప్రాయాల మేరకు రెండవసారిగా ఏకగ్రీవంగా తీర్మాణం చేసి అధ్యక్షుడిగా కాసాని అశోక్ యాదవ్ ను కాలనీవాసులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ రెండు సంవత్సరాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసుల సహకారంతో కాలనీ అభివృద్ధి, ఆధ్యాత్మిక సాంస్కృతి కార్యక్రమాలను దిగ్విజయం చేసినట్లు తెలిపారు. రాబోవు రెండు సంవత్సరాలలో కూడా అందరి సహకారంతోటి కాలనీ అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అదే విధంగా రెండవసారి కూడా కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కాలనీ వాసులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ సభ్యులు పాల్గొన్నారు.